ఆహ్లాదంగా అలీ చెరువు

● చిన్నారులను ఆకట్టుకోనున్న బొమ్మలు



పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): మురుగు నీటికి, పందులకు నిలయంగా మారిన అలీ చెరువు ఇప్పుడు ఆహ్లాదాన్ని పంచనున్నది. కుత్బుల్లాపూర్ సర్కిల్‌లోని జీడిమెట్ల గ్రామం సర్వేనెంబరు 91లో దాదాపు 14.13 గుంటల స్థలం ఉంది. అందులో 9.1 ఎకరాల స్థలాన్ని మేడ్చల్ రవాణశాఖ ట్రక్ పార్కు కోసం రెవెన్యూ అధికారులు కేటాయించారు. ఇప్పుడు మేడ్చల్ రోడ్డు రవాణశాఖ కార్యాలయం కొనసాగుతోంది. 2.9 ఎకరాల స్థలాన్ని వైకుంఠదామం కోసం పేట్ బషీరాబాద్ గ్రామస్తులకు కేటాయించారు. మిగిలిన స్థలంలో అలీ చెరువు ఉంది. గతంలో మురుగు నీరు పై కాలనీల నుంచి వచ్చి చెరువులో చేరేది. దీంతో చుట్టు పక్కల కాలనీల వారు, రవాణశాఖ కార్యాలయానికి వచ్చే ప్రజలు చెరువు వద్ద నిలబడ లేక పోతున్నామని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు అందజేశారు. దీంతో చెరువును ఆహ్లాదంగా మార్చేస్తున్నారు.

రూ.లక్షలతో చెరువు అభివృద్ధి

అలీ చెరువును అభివృద్ధి చేసేందుకు కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసీ అధికారులు దాదాపు రూ. 70 లక్షలతో పనులు చేపట్టారు. చెరువులోకి గతంలో మాదిరిగా మురుగు నీరు రాకుండా వర్షపు నీరు వచ్చేందుకు చర్యలు చేపట్టారు. చెరువు చుట్టూ వాకర్లు అనుకూలంగా కట్టను వెడల్పు చేశారు. అక్కడికి వచ్చిన వారిని ఆకట్టు కోవడానికి చెరువు మధ్యలో ఫౌంటెన్‌ను ఏర్పాటు చేశారు. పార్కులోకి వెళ్లే అనుభూతిని కలిగించేలా చెరువు చుట్టూ పూల మొక్కలను, కుటుంబ సభ్యులతో సేద తీరడానికి, చిన్నారులు ఆడుకోవడానికి ఆట వస్తువులు, వ్యాయామం చేసుకోవడానికి పరికరాలులను ఏర్పాటు చేశారు. చిన్నారులను ఆకట్టుకునే ఆకుపచ్చ రంగులో ఏనుగు బొమ్మలు, నెమళ్లు, కోతులు, ఒంటెల బొమ్మలు, ఉన్నాయి. చెరువుకు ఒక వైపు ఇనుప బ్రిడ్జ్‌ని నిర్మించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా బతుకమ్మలు చెరువులో విడిచే విధంగా ఘాట్‌ను ఏర్పాటు చేశారు. ప్రధాన గేటుకు, చెరువు లోపల ఉన్న బొమ్మలకు చుట్టూ రంగులు వేస్తే మరింత ఆకట్టుకుంటుందని అధికారులు అంటున్నారు.





అలీ చెరువు ముఖ ద్వారం



పనులు త్వరగా పూర్తి చేయాలి

చెరువులో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి. ఉదయం, సాయంత్రం వేళల్లో ఆహ్లాదాన్ని పంచేందుకు చేపడుతున్న పనులు సాగదీస్తున్నారు. త్వరగా అందుబాటులోకి తెస్తే ఈ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది.

- శ్రీనివాస్, స్థానికుడు

త్వరలో అందుబాటులోకి..

చెరువు సుందరీకరణ పనులు పూర్తి కావస్తున్నాయి. బొమ్మలకు రంగులు వేసి త్వరలో అందుబాటులోకి తీసుకొస్తాం.

- ఏఈ సురేందర్‌నాయక్

'మౌలిక సదుపాయాల కల్పనకు కృషి'

చందానగర్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): చందానగర్ డిఫెన్స్‌కాలనీలో చేపట్టిన సీసీరోడ్డు పనులను గురువారం అధికారులతో కలిసి కార్పొరేటర్ మంజులరెడ్డి పరిశీలించారు. కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వరలక్ష్మి, మాధవి పాల్గొన్నారు.

'కార్మికుల పక్షపాతి కాంగ్రెస్'

జీడిమెట్ల, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ కార్మికుల పక్షపాతిగా పని చేస్తోందని కార్మిక నాయకుడు చింతల నాగరాజు అన్నారు. జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని సాయ నార్ కంపెనీలో ఐఎన్‌టీయూసీ జెండాను ఆయన కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్మికులు, కార్మిక నాయకులు శ్రీనివాస్, ఎంఎస్ రాజు, రాంబాబు, శ్రీధర్, హరికృష్ణమురళీ, ఈశ్వరయ్య, గోపాల్‌రెడ్డి, శేషు, ఆనంద్, యాదిరెడ్డి, దేవా పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని ఏరోనాటికల్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను కాలనీ వాసులతో కలిసి బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేసి, ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కనకయ్య, ప్రసాద్, శర్మ, ముకుందం, సాంబయ్య, యశోద తదిత రులు పాల్గొన్నారు.

పెద్దచెరువులో అక్రమ షెడ్ల తొలగింపు

చందానగర్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): గంగారం పెద్దచెరువులో అక్రమంగా షెడ్డులు వేశారు. దీనిపై జనం కోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి బుధవారం కలెక్టర్, ఆర్డీవో, జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అక్రమంగా నిర్మించిన షెడ్లను గురువారం చందానగర్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు తొలగించారు.



ఇంటింటికీ వెళ్లి దరఖాస్తులను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన

చందానగర్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ప్రజాపాలనలో వచ్చి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ వంశీకృష్ణ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి కంప్యూటర్‌లో పొందు పరచాలని సూచించారు. అనంతరం ఎస్ఎఫ్ఏలు ఎస్ఆర్‌పీలతో పాటు ఆయా విభాగా అధికారులు, సిబ్బంది కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి పరిశీలించారు.



క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గాంధీని కలిసిన వెంకటేశ్వరనగర్ అసోసియేషన్ సభ్యులు

కమిటీ సభ్యులకు సన్మానం

వివేకానందనగర్‌కాలనీ, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): వెంకటేశ్వరనగర్ కాలనీకి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు గురువారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కమిటీ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాదవరం రంగారావు, కాలనీ అధ్యక్షుడు కె.కొండల్‌రావు, కె.నాగార్జున, రాజశేఖర్, వినయ్, పోతురాజు, బాలలింగం, మునేశ్వర్, వెంకటేశ్వర్లు, కిషన్, గోపినాథ్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని మహిళా సమాఖ్య సంఘాల రిసోర్స్ పర్సన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సంఘాల ప్రతినిధులు గురువారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని కలిసి వినతిపత్రం అందజేశారు. రిసోర్స్ పర్సన్స్‌కు అండగా ఉంటామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

కట్టమైసమ్మ ఆలయ వార్షికోత్సవం

మియాపూర్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట డివిజన్ పరిధిలోని ఓల్డ్‌హఫీజ్‌పేట కాయదమ్మకుంట చెరువుకట్టపై ఉన్న కట్టమైసమ్మ ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్‌గౌడ్, వేణు, కృష్ణయాదవ్, శకర్‌యాదవ్, జితేందర్, యాదగిరి, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

యువతీయువకులకు ఇంటర్న్‌షిప్‌పై అవగాహన

నిజాంపేట్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్‌లోని ప్రగతినగర్ సుందరయ్య భవన్‌లో లైవ్ చారెటబుల్ ట్రస్ట్, ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో గురువారం యువతీ, యువకులకు ఇంటర్న్‌షిప్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి కార్పొరేటర్ వెంకట్రామయ్య, ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్.సుమతి, సీఎస్ఐఆర్, సీఎఫ్ టీఆర్ఐ రిసోర్స్ సెంటర్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రభాకర్‌రావు, హైదరాబాద్ సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డాక్టర్ వి.కిరణ్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ నట్రాజ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. వివిధ రంగాల్లో యువతీ, యువకులు రాణించినప్పుడే వ్యాపారంలో మంచి పేరు వస్తుందన్నారు. శిక్షణలో నేర్చుకున్న మెలకులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో సుందరయ్య భవన నిర్వహన కమిటీ కన్వీనర్ మల్లయ్య, ట్రస్ట్ చైర్మన్ ప్రశాంత్‌కుమార్, ఎన్ఎంసీ దళిత ఐక్య వేదిక అధ్యక్షులు ఎం.నగేష్, మిక్కి, తెలంగాణ ప్రధాన కార్యదర్శి బి.నర్సింహ, జేవీవీ ప్రగతినగర్ అధ్యక్షుడు శంకర్‌రావు పాల్గొన్నారు.

రహదారులకు మరమ్మతులు చేపట్టాలి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): చెరుకుపల్లి కాలనీ-1,2, మాణిక్యానగర్‌లోని అంతర్గత రహదారుల మరమ్మతులు చేపట్టాలని మాజీ వార్డు సభ్యుడు, కాంగ్రెస్ నాయకుడు జాకీర్ కోరారు. గురువారం ఆయన పలు కాలనీల వాసులతో కలిసి కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఉపకమిషనర్ నర్సింహకు వినతిపత్రం అందజేశారు. మాణిక్యానగర్‌లోని రోడ్లల్లో మట్టి, చెత్త కుప్పలు తొలగించాలని, సంక్షేమ సంఘ భవనంపై అదనపు అంతస్తు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.



డీసీ నర్సింహకు వినతిపత్రం అందజేస్తున్న జాకీర్, కాలనీల వాసులు

షాపూర్‌నగర్‌లో ఆక్రమణల తొలగింపు

షాపూర్‌నగర్ చౌరస్తా నుంచి గాజులరామారం చౌరస్తా వరకు రోడ్డును ఆక్రమించి నిర్మించిన షెడ్లు, షాపులను గురువారం సాయంత్రం జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. జీహెచ్ఎంసీ అధికారుల సకారంతో అక్రమ షాపులు, షెడ్‌లను తొలగించారు. రోడ్డు కబ్జాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

- జీడిమెట్ల, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి)



జాతర పేరుతో డబ్బులు వసూలు.. పోలీసులకు ఫిర్యాదు

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): సూరారం కట్టమైసమ్మ, రేణుకా ఎల్లమ్మ అమ్మ వార్ల బోనాల జాతర ఈనెల 10వ తేదీ నుంచి 14వ వరకు కొనసాగనుంది. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ అని గతంలో పనిచేసిన ఓవ్యక్తి తానే ఆలయ కమిటీ చైర్మన్‌ను అంటూ ప్రచారం చేసుకుంటూ భక్తుల నుంచి చందాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నాడంటూ, ప్రస్తుత ఆలయ కమిటీ సభ్యులు సూరారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆలయానికి ఎవరూ చైర్మన్‌లు లేరని, సూరారం గ్రామస్తులందురూ కలిసి కట్టుగా ఆలయాన్ని అభివృద్ధి పరుస్తూ 30 సంవత్సరాలుగా ఐక్యంగా అమ్మవారి జాతర నిర్వహిస్తున్నామన్నారు. ఎవరు మోసాలకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రస్తుత ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు విజ్ఞప్తి చేశారు. జాతరలో ఎటువంటి అసంఘటిత ఘటనలు చోటుచేసుకోకుండా భక్తులు సామరస్యంతో సహకరించాలని కోరారు.

మద్యం మత్తులో యువకుడిపై దాడి

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): కారులో ప్రయాణిస్తున్న యువకుడిపై కొందరు దాడి చేశారు. కుత్బుల్లాపూర్ బీరప్ప నగర్‌కు చెందిన అర్జున్‌సింగ్ చదువుకుం టూ.. పార్టు టైమ్ ఉద్యోగం క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. బుధవారం రాత్రి అల్వాల్‌లో డ్రాప్ చేసి, ఆన్‌లైన్‌లో బుకింగ్ రావడంతో సుచిత్రా నుంచి కుత్బుల్లాపూర్‌కు వెళ్తున్నాడు. మార్గం మధ్యలో ఓ వైన్స్ వద్ద మద్యం మత్తులో ఉన్న ఆరుగురు కారుకు అడ్డంగా నిలబడి అర్జున్‌సింగ్‌ను చితకబాదారు. బాధితుడు, కుటుంబసభ్యులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



అభివృద్ధి పనులపై జెడ్సీ అభిలాష అభినవ్‌తో చర్చిస్తున్న జగదీశ్వర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్, కూకట్‌పల్లి డివిజన్ల కాలనీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌తో ఆయన గురువారం సమావేశమయ్యారు. కాలనీలు, బస్తీల వారీగా గుర్తించిన సమస్యల జాబితాను జెడ్సీకి అందజేశారు. సమావేశంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, భానుప్రసాద్, కూన సత్యంగౌడ్, సంజీవరెడ్డి, నాగేశ్వరరావు, సిద్దం శ్రీకాంత్, ఉప్పల ఏకాంత్‌గౌడ్, నాగమణి, శ్రీనివాస్, బసంత్‌రాజు, భాస్కర్, దుర్గారావు, కావూరి ప్రసాద్ పాల్గొన్నారు.

'డివిజన్ల అభివృద్ధికి కృషి'

మియాపూర్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని డివిజన్లను అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. గురువారం ఆయన మాదాపూర్ అయ్యప్పసొసైటీ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి కాలనీలో పర్యటించగా కాలనీ వాసులు మంచినీరు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరారు. త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమలో స్థానికులు జయచందర్‌రెడ్డి, సతీష్, రామకృష్ణ, రాములు, శ్రీధర్‌బాబు, జనార్దన్‌రావు, కృష్ణకుమార్, బల్వంత్‌రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, రాజేష్ పాల్గొన్నారు.

● నియోజకవర్గంలో దివ్యాంగుల భవనం ఏర్పాటు చేయాలని దివ్యాంగుల సంఘం ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ జగదీశ్వర్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు అశోక్‌కుమార్, షాకిర్, శ్వేతా, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ ఓటరు జాబితా



తుది జాబితాను విడుదల చేస్తున్న డీసీ,ఈఆర్వో నర్సింహ, ఎన్నికల సిబ్బంది

గచ్చిబౌలి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఓటర్ల జాబితాలో రాష్ట్రంలోనే అతిపెద్ద నియోజకవర్గంగా శేరిలింగంపల్లి నిలించిందని, ఇందుకు సంబంధించిన తుది జాబితాను వీఆర్వో, శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్ రజనికాంత్‌రెడ్డి గురువారం విడుదల చేశారు. ఓటరు లిస్టును నియోజకవర్గంలోని మొత్తం 626 పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించారు. జనవరి 6నుంచి ఫిబ్రవరి 6 వరకు స్వీకరించిన దరఖాస్తులను విడుదల చేసి ఓటరు తుది జాబితాలో పొందుపరినట్టు ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటి వరకు 7,600 దరఖాస్తులు వచ్చాయని, కొత్త జాబితాలో పొందుపరిచామన్నారు. ఇంకా ఎవరైనా ఓటరు నమోదుకు అర్హత ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు దరఖాస్తులు స్వీకరించి మరో నెలరోజుల్లో అనుబంధ ఓటరు లిస్టును విడుదల చేస్తామని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే ఓటరు జాబితాలో ప్రథమ స్థానంలో ఉండగా రెండో స్థానంలో కుత్బుల్లాపూర్ నిలిచింది.

కుత్బుల్లాపూర్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఓటరు తుది జాబితాను ఉపకమిషనర్, ఈఆర్వో వి.నర్సింహ ఎన్నికల విభాగ అధికారులతో కలిసి గురువారం సర్కిల్ కార్యాలయంలో విడుదల చేశారు. తుది జాబితా ప్రకారం నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 7,12,759 మంది ఉన్నారు. వీరిలో పురుషులు 3,72,639, మహిళలు 3,39,962, ఇతర ఓటర్లు 158 మంది ఉన్నారు. ర్యక్రమంలో ఏఎంసీ ఉదయ్‌కుమార్, సూపరింటెండెంట్ గిరిబాబు, సిబ్బంది సంతోషి, ఈశ్వరి పాల్గొన్నారు.

అధికార కార్యక్రమాల్లో కార్పొరేటర్ల భర్తలు

చందానగర్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ అధికార కార్యక్రమాల్లో మహిళా కార్పొరేటర్ల భర్తలు పాల్గొనడంపై చట్టవిరుద్ధమని, మహిళలను అవమాన పర్చడమేనని మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి గురువారం జోనల్ కమిషనర్ స్నేహషబరీష్‌కు ఫిర్యాదు చేశారు. బుధవారం అభివృద్ధి పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మహిళా కార్పొరేటర్ల భర్తలు పాల్గొనడం సమంజసం కాదని, జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశాల్లో కూడా కార్పొరేటర్ల భర్తలు పాల్గొనడానికి అనుమతిస్తారా అని నవతారెడ్డి ప్రశ్నించారు.



జడ్సీకి ఫిర్యాదు చేస్తున్న మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి

రెండో విడతలో మేడ్చల్ మెట్రో పనులు చేర్చాలి

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మెట్రో పనులను రెండో విడతలో చేర్చాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కి మెట్రో మేడ్చల్ సాధన కమిటీ సభ్యులు గురువారం ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా అల్వాల్, కుత్బుల్లాపూర్, సుచిత్రా, కొంపల్లి ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య తీవ్ర తరంగా ఉంటోందని, రెండో విడత పనుల్లో మేడ్చల్ మెట్రో పనులు చేయించాలని సాధన కమిటీ సభ్యులు ఆయనకు వివరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో మెట్రో మేడ్చల్ సాధన కమిటీ వ్యవస్థాపకులు సభ్యులు సంపత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, చిరంజీవి, మరి కొంతమంది ఉన్నారు.



వినతి పత్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

కబ్జా స్థలాన్ని కాపాడండి

కబ్జాకు గురైన స్థలాన్ని కాపాడాలని కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ నర్సింహకు సీపీఐ, కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. రంగా రెడ్డినగర్ డివిజన్‌లోని గురుమూర్తినగర్‌లో బస్తీ ఏర్పడినప్పుడు మరుగు దొడ్ల కోసం వదిలేసిన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశారని, ఆ స్థలాన్ని కాపాడి ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చినవారిలో సీపీఐ నాయకులు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఉస్మాన్, ఆరీఫ్ ఉన్నారు.

- పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి)



విద్యార్థులు మెదడుకు పదును పెట్టాలి

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మెదడుకు పదును పెడితే బావి తరాల నిపుణులు అవుతారని మేడ్చల్ జిల్లా విద్యాశాఖాధికారి ఐ.విజయకుమారి అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని నవ జ్యోతి పాఠశాలలో గురు, శుక్రవారం చేపట్టిన సైన్స్ ఫియాస్టా-2024ను ప్రారంభించి ఆమె ప్రసంగించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవో ఆంజనేయులు, నవ జ్యోతి విద్యా సంస్థ చైర్మన్ ఎమ్ ఇందిరా రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సైన్స్ ఫియాస్టా ప్రారంభిస్తున్న మేడ్చల్ జిల్లా విద్యా శాఖాధికారి విజయకుమారి

సీసీరోడ్డు పనుల పరిశీలన

హైదర్‌నగర్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని ఎన్టీఆర్‌నగర్ నుంచి పీజేఆర్‌నగర్ వరకు చేపట్టిన సీసీరోడ్డు పనులను కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ గురువారం పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలోశివరాజ్‌గౌడ్, గుడ్ల శ్రీనివాస్, సీహెచ్ భాస్కర్, పోశెట్టిగౌడ్, మహేష్, మహబూబ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్ పాల్గొన్నారు.



సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

● కోటి విలువైన సొత్తు స్వాధీనం

రాయదుర్గం, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరిని మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి కోటి విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను గురువారం మాదాపూర్ డీసీపీ డాక్టర్ వినీత్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కొండాపూర్‌లో నివాసం ఉండే మారం పవన్‌కుమార్(31), ఆదర్శ్ కుమార్‌సింగ్(21) వీరు విలాసవంతమైన జీవితానికి అలవాటుపడ్డారు. సులువుగా డబ్బులు సంపాదించాలని స్నేహితుల ద్వారా మాదకద్రవ్యాలు విక్రయిస్తున్నారు. వీరు ఎండీఎంఏ, గంజాయిని గ్రాము రూ. 1000 కొనుగోలు చేసి రూ. 6 వేల నుంచి రూ. 7 వేల వరకు విక్రయిస్తున్నారు. కొండాపూర్‌లో గంజాయి విక్రయిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు దాడి చేసి వీరిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి ఎండీఎంఏ డ్రగ్ 21.788 గ్రాములు, గంజాయి - 874.316 గ్రాములు, కారు, మూడు సెల్‌ఫోన్లు, బరువు యంత్రాలు-2 సుమారు కోటి విలువ చేసే సామగ్రిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా డీసీపీ, మాదాపూర్ ఎస్ఓటీ బృందాన్ని సైబరాబాద్ కమిషనర్ అభినందించారు. వారికి నగదు బహుమతి ఇవ్వనున్నట్టు తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగించినా, విక్రయిస్తున్నా.. సమాచారం తెలిస్తే 100, యాంటీడ్రగ్ అబ్యూజ్ హెల్ప్‌లైన్ 94920 99100, ఎన్‌డీపీఎస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెల్ 79011 05423, సైబరాబాద్ వాట్సాప్ నెంబర్ 9490617444కు సమాచారం ఇవ్వొచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని డీసీపీ తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ డాక్టర్ వినీత్



పోలీసులు స్వాధీనం చేసుకున్న మాదక ద్రవ్యాలు

గుర్తుతెలియని వ్యక్తి మృతి

రాయదుర్గం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వృద్ధుడు గురువారం మృతిచెందాడు. కొండాపూర్‌లోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ఓ గుర్తు తెలియని వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందాడని ఆస్పత్రి వైద్యులు గచ్చిబౌలి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఆస్పత్రికి వెళ్లి విచారించగా.. అనారోగ్యంతో ఉన్న 60 నుంచి 65 సంవత్సరాల వ్యక్తిని గురువారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి ఆస్పత్రిలో చేర్పి వెళ్లిపోయాడు. అనంతరం వృద్ధుడు చికిత్స పొందుతూ మృతిచెందాడని వైద్యులు తెలిపారు. పోలీసులు స్థానికంగా విచారించిన మృతుడి వివరాలు తెలియరాలేదు. పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఏబీవీపీ నాయకులపై దాడి

● ముగ్గురు సెక్యూరిటీగార్డులపై కేసు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): మల్లారెడ్డి యూనివర్సిటీలో ఏబీవీపీ విద్యార్థులపై దాడి జరిగింది. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీ వసతిగృహంలో ఉంటున్న విద్యార్థులు తినే భోజనంలో బల్లులు, పురుగులు వస్తున్నాయని ఆందోళన చేపట్టారు. ఈ విషయం ఏబీవీపీ నాయకులకు తెలియడంతో వసతి గృహంలో ఆందోళన చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా వెళ్లేందుకు ప్రయత్నించారు. సెక్యూరిటీ గార్డ్స్ అడ్డుకోవడంతో మాటామాట పెరిగింది. దీంతో సెక్యూరిటీ గార్డ్స్ ఏబీవీపీ నాయకులపై దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఏబీవీపీ నాయకులు మృత్యుంజయ, నగేష్, నగేంద్రనాయక్ పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సెక్యూరిటీ గార్డ్స్ పరిద్, సాదిల్, దనీష్‌పై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

రేపటి నుంచి రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఈనెల 10వ తేదీ నుంచి రెండ్రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర చెస్ చాంపియన్‌షిప్‌ను హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్టు రాష్ట్ర చెస్ సంఘం అధ్యక్షుడు కె.ఎస్ ప్రసాద్ తెలిపారు. ఎల్బీ స్టేడియంలోని యోగా హాల్‌లో ఈ పోటీలు ఉంటాయని, ర్యాపిడ్, బ్లిట్జ్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇది ఓపెన్ టోర్నమెంట్, తెలంగాణకు చెందిన వారు పాల్గొనవచ్చునని, టాప్‌లో నిలిచిన వారిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు.

LOST OF DOCUMENT NOTICE

The general public is hereby notified that my client, Munnuri Venkat Rao, son of Late M. Laxmaiah, aged approximately 39 years, occupation: Business, residing at H.No.2-69, Bahadurpally Village, Dundigal-Gandimaisamma Mandal, Malkajgiri District, has lost his original link document bearing registered sale deed with document No. 5564/2004, dated April 3, 2004, registered at the Sub-Registrar's Office (S.R.O.) in Medchal. These documents pertain to part and parcel of an agricultural dry land to an extent of Ac.0.14 guntas in Sy.No.153/E, situated at Bahadurpally Village, the then Quthbullapur Mandal, presently under Dundigal-Gandimaisamma Mandal, formerly in R.R. District but currently in Medchal Malkajgiri District, Telangana state.

It is reported that my client lost these document at Bahadurpally Village while he was shifting his house. Despite his efforts to locate it, he was unsuccessful in finding it, rendering his search in vain.

The general public is hereby urged that if anyone comes across the aforementioned original registered sale deed document anywhere, they are requested to return it to my client. Furthermore, it is emphasized that if any individual misuses the said original registered sale deed document in any manner, my client shall not be held responsible, and appropriate legal action will be taken against such individuals in accordance with the law.

Sd/- PUSHADAPU SUBBA RAO
ADVOCATE
R/o.H.No.5-270/02, Chandra Nagar, Chintal, Hyderabad-500 054.
Ph: 9440346561